తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, జనవరి 02, 2026 | సంపుటి-2 సంచిక-19 పేజీలు-9
The Largest Readers Local Digital Daily

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- ప్రజల భద్రతే ఆర్టీసీ లక్ష్యం
- రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి
- పాదచారులు జీబ్రా క్రాసింగ్ వినియోగించాలి
- ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ఎంతో అవసరం
- రోడ్డు భద్రత మాసోత్సవాలు విజయవంతం చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

2





# రియల్ ధమాల్

- దయనీయ పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- పూర్తిగా మందగించిన ప్లాట్ల అమ్మకాలు
- చతికిలపడ్డ నాన్ లేఅవుట్ వెంచర్లు
- బిల్డర్ల పరిస్థితీ అంతంత మాత్రమే
- ఇతర రంగాలపైనా ప్రభావం

3

జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా చ తికిలబడింది. ఆ రంగంపై ఆధారపడ్డ వ్యాపారులు, మధ్యవర్తుల పరిస్థితి దయనీయంగా మారింది. వెంచర్లు ఏర్పాటు చేసేందుకు వ్యాపారులు పెద్ద మొత్తంలో అప్పులు చేసి స్థలాలు కొను గోలు చేసినప్పటికీ, సబ్ డివిజన్ల రిజిస్ట్రేషన్లు పూర్తి స్థాయిలో జరుగకపో వడంతో ఆశించిన స్థాయిలో విక్ర యాలు జరగక దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టా డుతున్నారు. ముఖ్యంగా నాన్ లే అవుట్ వెంచర్లు ఏర్పాటు చేసిన వ్యాపారుల పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. ఈ ఏడాది రియల్ ఎస్టేట్ రం గానికి ఏ మాత్రం కలిసి రాకపోవడం, దాని ప్రభావం ఇతర రంగాలపై కూడా పడటంతో జిల్లాలో బిజినెస్ అంతా కుదేలైంది. రియల్ ఎస్టేట్ రంగం చతికిల పడటంతో దాని ప్రభావం ఇతర వ్యాపార రంగాల పైనా పడింది.

\- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)



## 2026లో ప్రజలు ఆనందంగా ఉండాలి

- ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసిన ఎమ్మెల్యే

5

## న్యూ ఇయర్ జోష్

- పెద్ద ఎత్తున కేక్ కటింగ్‌లు
- హోరెత్తిన శుభాకాంక్షలు
- వేడుకల్లో పాల్గొన్న యువతీయువకులు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు




ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు శుక్రవారం అంబరాన్నంటాయి. 2026కు చిన్నా పెద్ద అట్టహాసంగా స్వాగతం పలికారు. కేక్‌లు కట్‌చేసి నోరు తీపి చేసుకున్నారు. అలయ్ బలయ్‌తో శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. డిసెంబర్ 31 రాత్రి హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, బార్లు కిక్కిరిసిపోయాయి. అర్ధరాత్రి 12 దాటగానే యువత బైక్‌లతో రోడ్లపైకి వచ్చి న్యూ ఇయర్ విషెస్‌తో హోరెత్తించింది. ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు తీసుకోబోయే నిర్ణయాలు వారి అభ్యున్నతికి దోహదపడాలని ఆకాంక్షించారు.

ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్





# అంకితభావంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు, ఉద్యోగులు
- వసతి గృహ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేసిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, జనవరి 01 (సిరిన్యూస్):**ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు,సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతి నిధులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో బాధ్యతాయుతంగా, అంకితభావంతో పని చేయాలన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లక్ష్యాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేయాలన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు అందజేసి, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో మంచి స్థానంలో నిలవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్‌రెడ్డి, వసతి గృహ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



- ప్రజల భద్రతే ఆర్టీసీ లక్ష్యం
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జనవరి 1 (సిరిన్యూస్):** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. మెదక్ ఆర్టీసీ బస్సు డిపోలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా మహోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, స్కూల్‌కళాశాలలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వేగ నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరియు పనిచేసే వర్గం ప్రభావితమవుతున్న నేపథ్యంలో, వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు అదనపు కలెక్టర్ సూచించారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతనోత్సాహం!

## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షల వెల్లువ



**మెదక్ జనవరి 1 (సిరిన్యూస్) :** కొత్త సంవత్సరం ను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు వాళ్ళ సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరియు పెద్ద ఎత్తున దుప్పట్లు అందించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, కార్యాలయ సిబ్బంది కలిసి విద్యార్థుల చలి నుండి రక్షణ పొందే దుప్పట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా 2025 సంవత్సరంలో సాధించిన పురోగతి, మిగిల్చిన మధురస్మృతులు మరియు విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కొత్త సంవత్సరం 2026 జిల్లావాసులందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు చేపట్టిన ప్రతి కార్యం నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించి, రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం మరింత ఉత్సాహంతో అధికారులు పనిచేసి... ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా చూడాలన్నారు. నూతన సంవత్సరం అందరికీ కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, మరిన్ని విజయాలను అందించాలని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.








# రియల్ ధమాల్

జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా చ తికిలబడింది. ఆ రంగంపై ఆధారపడ్డ వ్యాపారులు, మధ్యవర్తుల పరిస్థితి దయనీయంగా మారింది. వెంచర్లు ఏర్పాటు చేసేందుకు వ్యాపారులు పెద్ద మొత్తంలో అప్పులు చేసి స్థలాలు కొను గోలు చేసినప్పటికీ, సబ్ డివిజన్ల రిజిస్ట్రేషన్లు పూర్తి స్థాయిలో జరుగకపోవడంతో ఆశించిన స్థాయిలో విక్ర యాలు జరగక దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ముఖ్యంగా నాన్ లే అవుట్ వెంచర్లు ఏర్పాటు చేసిన వ్యాపారుల పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. ఈ ఏడాది రియల్ ఎస్టేట్ రం గానికి ఏ మాత్రం కలిసి రాకపోవడం, దాని ప్రభావం ఇతర రంగాలపై కూడా పడటంతో జిల్లాలో బిజినెస్ అంతా కుదేలైంది. రియల్ ఎస్టేట్ రంగం చతికిల పడటంతో దాని ప్రభావం ఇతర వ్యాపార రంగాల పైనా పడింది.

- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

- దయనీయ పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- పూర్తిగా మందగించిన ప్లాట్ల అమ్మకాలు
- చతికిలపడ్డ నాన్ లేఅవుట్ వెంచర్లు
- బిల్డర్ల పరిస్థితీ అంతంత మాత్రమే
- ఇతర రంగాలపైనా ప్రభావం

## సర్కారు కనికరిస్తేనే....!

తక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న నాన్ లే అ వుట్ వెంచర్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం ఏదో ఒక రకంగా అనుమతులిచ్చి కరుణిస్తేనే రియల్ ఎస్టేట్ రం గం తిరిగి పుంజుకునే అవకాశాలు ఉంటాయి. రిజి స్ట్రేషన్లు జరుగక చిన్న వ్యాపారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్లు అమ్ముకుంటేనే జీవనం సా గించే పరిస్థితి ఉంది. లేని పక్షంలో రియల్ ఎస్టేట్ రం గంపై ఆధారపడ్డ వందలాది మంది రోడ్డున పడాల్సి వస్తుంది. నాన్ లే అవుట్ వెంచర్లలోని ప్లాట్ల క్రమబ ద్దీకరణ కోసం ఇప్పటికే చాలా మంది ఎస్ఆర్ఎస్ చేయించి ఉన్నారు. 2020 ఆగస్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో నాన్ లే అవుట్ వెంచర్ల ప్లా ట్లకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించింది. ఇందులో భా గంగా ప్లాట్ కు రూ.1000, వెంచర్ కు రూ.10 వేల చొ ప్పన ఫీజు కూడా వసూలు చేసింది. దీంతో పెద్ద మొత్తంలో వ్యాపారులు ఫీజులు చెల్లించారు. అయినా ఆ దిశగా కార్యాచరణ జరుగలేదు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా నాన్ లేఅవుట్ వెంచర్లలోని పాత ప్లాట్లకు రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకోవడం ద్వారా రియ ల్ ఎస్టేట్ రంగాన్ని గాడిలో పట్టే ఆలోచన చేయాలనే విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. అక్కడక్కడ ఫార్మ్ ల్యాండ్ కు సంబంధించి కొందరు అధికారులు ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేస్తుండగా, అధికారికంగా అన్ని ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు చేసేలా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోరుతున్నారు.

## పరిసితులు అనుకూలించేనా..?

రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో అత్యధికులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయాలతో సంబంధాలు కలిగి ఉన్నారు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ అభ్యర్థులు సైతం ఖర్చుల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సహాయ, సహకారా లు పొందారు. రూ. లక్షల్లో అభ్యర్థులకు ఆర్థిక సహాయం చేయాల్సి రావడంతో అప్పటిదాకా బిజినెస్ కోసం కేటాయించిన సొమ్మును వ్యాపారులు రాజకీయాల కోసం వినియోగించారు.దీంతో నగదు చలామణిపై ఆధారపడి ఉన్న రియల్ ఎస్టేట్ బిజినెస్ పూర్తిగా మందగించింది. సాధా రణంగా ప్రతియేటా నవంబరు నుంచి జూన్ మధ్య కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపుమీద ఉంటుంది. ఈ కాలంలో భూముల క్రయ, విక్రయాలు జోరుగా సాగుతాయి. రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా అధి కంగానే ఉంటుంది. ఓ వైపు ఎన్నికల సమయం, మరో వైపు కఠిన నిబంధనల కారణంగా రియల్ ఎస్టేట్ రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఇదిలా ఉండగా. నాన్ లే అవుట్ వెంచర్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరుగక రియల్ ఎస్టేట్ వ్యా పారం కష్టాల్లో కూరుకుపోయింది. దీంతో ఈ యేడాది వ్యాపారం మొత్తం చేయిదాటి నట్లేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెండు,మూడు ఎకరాల తక్కువ విస్తీర్ణంలో వెంచర్లు ఏర్పాటు చేసే వ్యాపారులు లే అవుట్కు వెళ్లేందుకు పరిస్థితులు అనుకూలించవు. లే అవుట్కు వెళితే 10 శాతం భూమి స్థానిక సంస్థల పేరి ట రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉంటుంది. తక్కువ విస్తీర్ణం కావడం, అందులోని కొంత భూమి గ్రామ పంచాయ తీలు, మున్సిపాలిటీల పేరిట మార్చాల్సి రావడంతో వ చ్చే లాభాలు కాస్త ఆ భూమి రూపంలో కోల్పో వలసి వస్తుంది. ఈ కారణంగా వ్యాపారులు లే అవుట్ లేకుం డానే వెంచర్లు ఏర్పాటు చేసి, పరిచయం ఉన్న వారితో ప్లాట్లు కొనుగోలు చేయిస్తుంటారు.ప్రస్తుతం నాన్ లే అవుట్ వెంచర్లలోని ప్లాట్ల రిజి స్ట్రేషన్లు నిలిచి పోవడంతో చిన్న వ్యాపారుల పరిస్థితి దయనీ యంగా మారింది.

## అసెంబ్లీ ఎన్నికలతో మొదలు...

అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలైన రియల్ ఎస్టేట్ గా వ్యాపారుల అవస్థలు రెండేళ్లు గడుస్తున్నా కుదుటపడలేదు. అప్పుడు ఎన్నికల కోడ్ కారణంగా భూముల రిజిస్ట్రేషన్లు భారీగా పడిపోగా, ఆ తరువాత కూడా పుంజుకోకపోవడంతో డబ్బు చలామణిలేక రియల్ ఎస్టేట్ రంగం కునారిల్లుతోంది. వినియోగదారులు లేక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. తిరిగి పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచి పోయింది. భూముల క్రయ, విక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ల సమయంలో పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం ఉంటుంది. ఎలక్షన్ కోడ్ కారణంగా వాటిని తీసుకెళ్లడం కష్టసాధ్యంగా మారింది. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూముల క్రయ, విక్రయాల జోలికి వెళ్ల లేదు. ఎన్నికల ప్రక్రియ ముగిసి పరిస్థితులు అను కూలంగా మారినప్పటికీ నాన్ లే అవుట్ వెంచర్లకు విధించిన నిబంధనలతో బిజినెస్ ఊపందుకోలేదు. ఈ కారణంగా ప్రభుత్వ ఖజానాకు సైతం పెద్ద ఎత్తున గండి పడుతోంది.






# గణేశ్ గడ్డలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పటాన్ చెరు, జనవరి 1 (సిరి న్యూస్) :** నూతన సంవత్సరం పురష్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లోని రుద్రారం లో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, స్వామి వారికి పటాన్ చెరు శాసన సభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే జీఎంఆర్ కు పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందించారు. నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరి సహకారంతో పటాన్ చెరు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, సిఐలు వినాయక రెడ్డి, నరేష్, రవీందర్ రెడ్డి, రమణా రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు రాజు, వెంకన్న, నరసింహ రెడ్డి, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త గొల్ల సోమశేఖర్ ఆధ్వర్యంలో చర్చిలో కేక్ కటింగ్, అన్నదానం



**సదాశివపేట. జనవరి 1 (సిరి న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకులు కొత్త గొల్ల సోమశేఖర్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్ కాలనీ 8 వ వార్డ్ లోని ప్రేమ స్వరూపి చర్చి పాస్టర్ డేనియల్ రాజు లు కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ రావడం జరిగింది. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబము అన్ని విధాల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరడం జరిగింది కొత్తగొల్ల సోమశేఖర్ మాట్లాడుతూ 2026 సంవత్సరం లో అందరు ఆయురారోగ్యాలతో ఉండి అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక చర్చి పాస్టర్ బిషప్ యం. డానియల్ రాజ్ మాట్లాడుతూ దేవుని వాక్యాలు చెప్పుతూ అందరూ సుఖంగా శాంతిగా ఉండాలని దేవుని వాక్యాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాన్వేసి, ప్రేమ్ కుమార్, చెన్నాకర్, మురళీ గౌడ్, యాదుల్, హజ్జు , సంఘ పెద్దలు మహిళలు యువకులు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# జెకె ఫెన్నర్ యజమాని మొండి వైఖరి వీడ నాడాలి

- వెంటనే వేతన ఒప్పందం చేయాలి
- కార్మికుల పోరాటానికి సిఐటియు మద్దతు
- సీఐటీయూ జిల్లా కోశాధికారి కే రాజయ్య



**పటాన్ చెరు, జనవరి 1 (సిరి న్యూస్) :** పటాన్ చెరు ప్రాంతంలో ఉన్న జెకే పెన్నార్ పరిశ్రమ యజమాన్యం మొండి వైఖరి వినవాడాలని, వెంటనే వేతన ఒప్పంద చేయాలని, కుట్రలు, కుతంత్రాలు మానుకోవాలని సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య హెచ్చరించారు. జెకె ఫెన్నార్ యజమాన్యం వేతన ఒప్పంద చేయకుండా కాలయాపన చేస్తుందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. అంతే కాకుండా యంత్రాలను తరలించాలని కుట్ర చేస్తుందని ఆయన అన్నారు, యజమాన్యం అనేక నాటకాలు ఆడుతుందని ఆయన ఆరోపించారు, యజమాన్యం కార్మికులను భయభ్రాంతులను గురి చేస్తుందని ఆయన విమర్శించారు.. యజమాన్యం కుట్రలు, కుతంత్రాలు వెంటనే ఆపి వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. ఎరియర్స్ అన్ని నెలలు పాటు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న ఆందోళనకు సిఐటియు పూర్తి మద్దతు తెలియజేస్తుందని ఆయన వివరించారు.

# గణితంలో కల్లెం శ్రీనివాస్ రెడ్డికి పీహెచ్‌డీ



**పటాన్ చెరు, జనవరి 1, (సిరి న్యూస్) :** హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీనివాసరెడ్డి కల్లెం డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రంధ్రాల మాధ్యమంలో సాగే ఉపరితలంపై హైపర్ బోలిక్ టాంజెంట్ నానో ఫ్లూయిడ్ ప్రవాహంలో ఉష్ణ, ద్రవ్య రాశి బదిలీ గణన విశ్లేషణ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి శేరి గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి పరిశోధన మాగ్నెటో హైడ్రో డైనమిక్ ప్రభావాలు, ఉష్ణ బదిలీ ప్రవర్తన, అయస్కాంత క్షేత్ర ప్రభావం, నానో ఫ్లూయిడ్ డైనమిక్స్ ను విశ్లేషించ డానికి మ్యాట్ ల్యాబ్ యొక్క బీవీపీ4సీ ఫ్రేమ్ వర్కును ఉపయోగిస్తుందని వివరించారు. నాన్ లీనియర్ డిఫరెన్షియల్ సమీకరణాల సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ఆయన కృషి చేసినట్టు తెలిపారు. ఈ పరిశోధనలు అణు రియాక్టర్ శీతలీకరణ, లోహశాస్త్రం, భౌగోళిక భౌతిక ప్రక్రియలు, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ వంటి అధునాతన శాస్త్రీయ, పారిశ్రామిక రంగాలలో వినియోగిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇవి థర్మోఫ్లూయిడ్ వ్యవస్థల మెరుగైన రూపకల్పన, ఆప్టిమైజేషన్ కు దోహదపడతాయన్నారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ - గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు




**అందోల్ జనవరి 1 (సిరి న్యూస్):** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పారితోష్ పంకజ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు అని జోగిపేట ఎస్సై పాండు తెలియజేశాడు.



# ఓటరు కార్డులో సవరణకు సరిచూసుకోవాలి

▪ మున్సిపల్ కమిషనర్ రవీందర్

**ఆందోల్ జనవరి 1 (సిరి న్యూస్):** అందోల్ జోగిపేట్ పురపాలక సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2025 రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశానుసారము అందోల్ జోగిపేట పురపాలక సంఘం యొక్క వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పురపాలక సంఘం కార్యాలయం లో తేదీ 01-01-2026 రోజున నోటీస్ బోర్డులో ఉంచడం జరుగుతుంది ఇట్టి నోటీసు జాబితాలకు సంబంధించిన ఏవేని అభ్యంతరాలు లేదా ఆక్షేపణలు ఉన్నచో 01-01-2026 నుండి 04-01-2026 వరకు మీయొక్క ఓటు వార్డులో లేనిచో మరొక వార్డులో మీ ఓటు ఉన్నచో అది మీ వార్డుకు బదిలీ చేయుటకు పేరు మార్పిడి ఉన్నచో లేదా మరి ఏదైనా తప్పులు ఉన్నచో సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో ఓటరు జాబితా వార్డ్ ల వారిగా మున్సిపల్ కార్యాలయంలో ప్రకటించబడింది. 20వార్డ్ లలో పురుషుడు 7893 ఓటర్లు , మహిళలు 8567, ఓటర్లు ఓటర్ ల జాబితా తప్పుగా ప్రచురించబడితే మున్సిపల్ కార్యాలయం నందు దరఖాస్తు సమర్పించవలెను. దరఖాస్తు తో పాటుగా ఓటర్ ఐడి కార్డ్,ఆధార్ కార్డ్, జిరాక్స్ మున్సిపల్ కార్యాలయం నందు సమర్పించాలి.

# 2026లో ప్రజలు ఆనందంగా ఉండాలి



**నర్సాపూర్ జనవరి 01 (సిరిన్యూస్)** :నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునితా లక్ష్మారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి (BRS) కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.2026 నూతన ఆంగ్ల సంవత్సరం లో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలందరు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవితాలలో అభివృద్ధి కలగాలని ప్రతి కుటుంబంలో ఆనందంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.



## సాయి గణేష్ షాపింగ్ మాల్ లో
# లక్కీ డ్రా విజేత ఆరూరు వాసి



**సదాశివపేట. జనవరి 1 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో నూతనంగా ప్రారంభించిన సాయి గణేష్ షాపింగ్ మాల్ యాజమాని రావులపల్లి మల్లికార్జున్, తన కస్టమర్ల కోసం 1000 రూ పైగా బట్టలు కొనుగోలు చేసిన వారికి లక్కీ డ్రాను ప్రకటించారు. అందులో భాగంగా గురువారం సాయంత్రం లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతకు రావులపల్లి మల్లికార్జున్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా టాటా టియాగో కార్ ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి నాగరాజుగౌడ్, జీర్లపల్లి వెంకటేశం, సాయి గణేష్ షాపింగ్ మాల్ యాజమాన్యం ,సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో కేక్ కటింగ్



**సదాశివపేట. జనవరి 1 (సిరి న్యూస్) :** సదాశివపేట ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సిపిఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంవత్సర కేకును సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రజాసంఘ నాయకులు అందరూ బాగుండాలని, అలాగే ఈ సంవత్సర మన అందరికి మంచి జరగాలని, అందరూ కూడా ఆయుష్షు ఆరోగ్య లతో తోఉండాలని, మనం చేస్తే చేసిన పోరాటాలు ఫలించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపు పుకుంటుంది. ఈ మతోన్మాదం పట్ల అందరూ జాగ్రత్త ఉండాలి. అందులో కూడా సోదర భావంతో కలిసిమెలిసి బతకాలి అన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ, మండల కార్యదర్శి పాండు రమేష్, సాదిక్ అలీ, ముస్తఫా, యాకూబ్,అడ్వకేట్ ప్రభాకర్, గంగమ్మ రాజమ్మ, లడ్డు, లక్ష్మి, జ్యోతి, దేవిబాయ్, పాషా, శివ లీల, శంతాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన బీరంగూడ గుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం



**అమీన్ పూర్, జనవరి 1 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా ముందుగానే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీ అధికంగ ఉండటంతో ఈ రోక్క రోజు ఆలయంలో జరిగే అభిషేకాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు, జిల్లా ప్రజలకు ఆలయ తరపున ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకమండలి సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



- తునికి నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రమాగౌడ్
- ఘనంగా అధ్యక్షుడు పుట్టిన రోజు వేడుకలు

**కౌడిపల్లి జనవరి 1 (సిరి న్యూస్):** శ్రీ నల్ల పోచమ్మ తల్లి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ ఆంగ్ల కొత్త సంవత్సరం ప్రజల జీవితాలలో సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు నింపాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తునికి నల్ల పోచమ్మ ఆలయంలో నూతన సంవత్సర పురస్కరించుకొని సతీమణి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు యాదమ్మ కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ ,విగ్నేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ సందర్భంగా రామా గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పూజలు ఆశీస్సులు అందజేశారు. రామాగౌడ్ మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కొత్త ఆంగ్ల సంవత్సరం ప్రజల కుటుంబాలలో సంతోషాలను అష్టైశ్వర్యాలను కలిగించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. రామా గౌడ్ ను సన్మానించిన పార్టీ శ్రేణులు మండల అధ్యక్షుడు సార రామ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాలలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ గుప్తా, భుజరంపేట సర్పంచ్ పట్లోరి శ్రీనివాస్, నాయకులు నాయికోటి లింగం, జగన్ రెడ్డి ,రాజునాయక్,గాజుల శ్రీనివాస్ కన్నారం ఉప సర్పంచ్ బెస్త అనిల్ కుమార్, రామా గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివారం గ్రామం కోసం అంటున్న యువత



**వెల్దుర్తి, జనవరి 01,(సిరి న్యూస్):** ప్రతి ఆదివారం ప్రతి ఒక్క యువత ఆటలు, పాటలు, లేదా ఏదైనా నచ్చిన స్థలానికి వెళ్ళడమే ఈరోజుల్లో యువత ఎక్కువ ఇష్టపడుతున్న విషయం. కానీ మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నే వారు జల్లాలుపూర్ గ్రామ యువత మాత్రం అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నారు. ఆ గ్రామ సర్పంచ్ గా రెండోసారి ఎన్నికైన రంగి కృష్ణ గతంలో ఐదు సంవత్సరాల కాలం కూడా గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం పేరిట గ్రామ యువత అలాగే గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది అందరూ కలిసి గ్రామాన్ని శుభ్రం చేసుకోవడం ముఖ్యమైన పనిగా ఎంచుకున్నారు. సర్పంచ్ గా తను చేసిన గ్రామంలో స్వచ్ఛ భరత్ కావచ్చు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ అలాగే యూనిఫార్మ్స్ ఇవ్వడం కావచ్చు, ఇలాంటి కొన్ని మంచి పనుల వలన గ్రామంలోని ప్రజలు రెండోసారి సర్పంచిగా ఎన్నుకోవడం పట్ల ఆ గ్రామ సర్పంచ్ రంగి కృష్ణ గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా మండలంలోని నాయకత్వం కూడా ఈసారి మండలంలోని అన్ని గ్రామాల్లో గెలిచిన నూతన సర్పంచులు కూడా అందరు కలిసి మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అతనికి ఇంకొంచెం బలం పెంచిందని అనవచ్చు. ఎందుకంటే తన సేవలు గ్రామానికే కాకుండా మండలంలోని అన్ని గ్రామ ప ంచాయ తీల లో కూడా చేయాలని అతనికి దృఢమైన కోరిక ఉందని ఈ మధ్య కాలంలో మీడియాతో కూడా తెలపడం జరిగింది. సర్పంచిగా గెలిచిన కొద్ది రోజుల్లోనే ఈ ఆంగ్ల సంవత్సరం మొదటి రోజున గ్రామం లోని యువత గ్రామ ప్రజలు అలాగే గ్రామపంచాయితి సిబ్బందితో కలిసి ఈరోజు ఉదయం నుండే గ్రామంలోని కాలనీలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మొదలు పెట్టాడు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ జలాల్పూర్ గ్రామంలోని యువత అందరూ కలిసి ప్రతి ఆదివారం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇప్పటినుండి ఇక ఆదివారం గ్రామం కోసమే అంటూ యువత గ్రామ సర్పంచ్ ముక్తకంఠంతో తెలపడం జరిగింది. ఈ విషయము తెలుసుకున్న మండల ప్రజలు అలాగే మండలంలోని గ్రామ సర్పంచ్లు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణను అభినందించారు.



# ఘనంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు



**తూప్రాన్ జనవరి 1 సిరి న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారి జన్మదిన వేడుకలను తూప్రాన్ మున్సిపల్ పరిధి నాయకులు మండలం నాయకులు కని విని ఎరగని తరహాలో మునుపెన్నడు జరగని విధంగా తూప్రాన్ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గోల్డ్ పోస్టు భారీ లైట్లు సెట్టింగ్లతో ఏర్పాటు చేసిన తూప్రాన్ మున్సిపాలిటీ నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంక్షారెడ్డి పాల్గొన్నారు తూప్రాన్ మున్సిపల్ కు సంబంధించిన తూప్రాన్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజ్ గౌడ్ పి ఏ సి ఎస్ వై చైర్మన్ దీపక్ రెడ్డి తూప్రాన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ శ్రీకాంత్ రెడ్డి రవీంద్ర గుప్తా బాలేష్ గుప్తా నారాయణ గుప్తా విష్ణురాజ్ కృష్ణ సాయి రెడ్డి నవీన్ గౌడ్ సాయి కాంత్ ఉమర్ సమీర్ అజార్ తూప్రాన్ మండల నాయకులు సర్పంచ్ ఫోరముల అధ్యక్షుడు గొల్లపల్లి సంతోష్ రెడ్డి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి భగవాన్ రెడ్డి తిరుపతి రెడ్డి జింక మల్లేష్ వంశీ రెడ్డి మండలానికి సంబంధించిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు..



# కన్నుల పండుగగా సత్యసాయి భజన మండలి 22వ వార్షికోత్సవ కార్యక్రమం




**గజ్వేల్ జనవరి 01(సిరి న్యూస్)** గురువారం రోజున కుకునూరుపల్లి మండలంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా భజన మండలిని స్థాపించి నేటికీ 22 వసంతాలు పూర్తయిన సందర్భంగా భజన మండలిలో గల సభ్యులందరూ కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా మహా రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, మరియు లలితా పారాయణం, విష్ణు సహస్రనామాలను సామూహికంగా ఆలపించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లం ఐలయ్య, గ్రామ ఉప సర్పంచ్ సత్యనారాయణ, హరిబాబు,భజన మండలి కన్వీనర్ కిషోర్ పంతులు, ఉప్పలరాజు మరియు భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు

# ఆనందోత్సవాల మధ్యకు 2026 ఆంగ్ల సంవత్సర వేడుకలు




▪ పారిశ్రామిక వాడల్లో నయా జోష్

**గుమ్మడిదల, జనవరి 1 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీతో పాటు గుమ్మడిదల మండలంలో 2026 కొత్త సంవత్సరం వేడుకలకు ఆనందోత్సవాల మధ్య ప్రజలు జరుపు కున్నారు. బుధవారం అర్ధరాత్రి 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. కేకులు, రంగులు, మద్యం, చికెన్ అమ్మకాలు జోరుగా అమ్మాయి. పారిశ్రామిక వాడ ప్రాంతం రావడంతో ప్రత్యేకంగా బిర్యానీ సెంటర్లను ఏర్పాటు చేసి ఆఫర్ల పేరుతో అమ్మకాలకు చేపట్టారు. ప్రస్తుత న్యూ ఇయర్ నిర్వహించేందుకు చాలామంది జోష్ తగ్గించుకుంటున్నప్పటికీ కేవలం క్యాలెండర్ ప్రకారం ఇయర్ మారుతుందనే ఉద్దేశంతో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పలువురు తెలిపారు. అదేవిధంగా కొంతమంది టెంట్లు వేసి ప్రధాన కూడలి వద్ద కేకులు అమ్మకాలు చేపట్టారు. మాంసం మద్యం దుకాణాలలో జనాలు కిక్కిరిసి పోయాయి. ఆనందోత్సవాల మధ్య కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గురువారం నాడు కొత్త సంవత్సరం కావడంతో సమీప ఆలయాలలో భక్తుల తాకిడి కనిపించింది. గుమ్మడిదలలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో కానుకుంట లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బొంతపల్లి లోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో భక్తుల తాకిడి కనిపించింది. ఉదయం నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీశారు. గుమ్మడిదల లోని ఎస్సీ బాలుర హాస్టల్లో మాజీ సర్పంచ్ తులసీదాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు విద్యార్థులతో జరిపారు.

# కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు

▪ అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలి



**సంగారెడ్డి: జనవరి 1 (సిరి న్యూస్) :** ఆంగ్ల నూతన సంవత్సరాది ని పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బందారు యాదగిరి గురువారం నాడు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు కొత్త సంవత్సరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం మరింత స్ఫూర్తివంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు జిల్లాలో జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు జిల్లా యంత్రాంగానికిసంపూర్ణంగా సహకరిస్తున్నామని అందువల్ల జిల్లా యంత్రాంగం కూడా జర్నలిస్టుల పట్ల అదేవిధంగా సానుకూలంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు ఇటీవల కొత్త అక్రిడిటేషన్ పాలసీ వచ్చిందని దానిలో కూడా అనేక మార్పులు చేయాల్సిందిగా తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ జిల్లాకు చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ ఆధ్వర్యంలో ఇటీవల విజ్ఞప్తి చేశామన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీని వాస్ రెడ్డిని కలిసి దీనికి సంబంధించిన విన తి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. త్వరలో మార్పులు జరిగే అవకాశం ఉందని వివరించారు. అందువల్ల జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వ పాలసీ ప్రకారం అక్రిడిటేషన్ కార్డులను అందించాల్సిందిగా కోరారు. దీనికి తోడు ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల నిబద్ధతతో ఉన్నదని ఆయన వివరించారు. ఈ సంవత్సరము తీపి కబురు చెబుతామని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ సంఘం నేతలకు హామీ ఇచ్చారని వివరించారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి



**గుమ్మడిదల, జనవరి 1( సిరి న్యూస్):** యువతలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జనవరి 12 స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా స్థలాన్ని గురువారం పరిశీలించారు. మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడల లోని క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఆయన క్రీడోత్సవాలపై చర్చించారు. గుమ్మడిదల లోని ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఏ.కృష్ణ, పీఈటీ, కబడ్డీ కోచ్ అమ్మగారి విష్ణువర్ధన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, పి శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్‌కుమార్, కరుణాకర్‌గౌడ్, చంద్రారెడ్డి, జయపాల్‌రెడ్డి, నర్సింలు, సత్యం ముదిరాజ్, సాయిగౌడ్, సాయి యాదవ్, బాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీటింగ్ కార్డులు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఝరాసంగం జనవరి 1 (సిరి న్యూస్) :** ఝరాసంగం మండల పరిధిలోని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు, హాస్టల్ వార్డెన్ వెంకటేశం విద్యార్థులతో కలిసి ఎస్.ఐ క్రాంతి కుమార్ పాటిల్, గ్రామ సర్పంచ్ వినోద బాలరాజ్, జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు గ్రీటింగ్ కార్డులను అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు, వార్డెన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 కొత్త సంవత్సరం మనందరిలో రోజువారి జీవితంలో పోరాటాన్ని విజయాన్ని, ఆనందాన్ని సంతోషాన్ని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు విద్యార్థులు తెలియజేశారు.

# హరీష్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మహమ్మద్ వాజిద్



**సదాశివపేట. జనవరి 1 (సిరి న్యూస్)** నూతన సంవత్సరం సందర్భంగా నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ మహమ్మద్ వాజీద్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎండి ఖదీర్, అశ్వక్ హుస్సేన్, హాజీ నయాబ్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# నిమ్జ్ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు భూమిపూజ



**ఝరాసంగం జనవరి 1 సిరి న్యూస్ :** జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలిలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాలో గల 17 గ్రామాలలో 12858 ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ, పట్టా భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు 7300 ఎకరాల భూమిని సేకరించింది. ఇందులో ఝరాసంగం మండల పరిధిలోని ఛీలెపల్లి తండా వద్ద 3245 ఎకరాల భూమిలో పరిశ్రమలు నెలకొల్పడానికి వీలుగా మౌలిక సదుపాయాలు కల్పించడానికి టీఎస్ఐఐసీ టెండర్లకు ఆహ్వానించగా హైదరాబాద్‌కు చెందిన నిర్మాణసంస్థ ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టెండర్లు దక్కించుకుంది. ఈ ప్రాంతంలో రోడ్లు, విద్యుత్‌లైన్లు, వాటర్‌సప్లై, డ్రైనేజ్ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాలు కల్పించడానికి గురువారం ఎస్ఆర్ఆర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఎ. శ్రీనివాస్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

# కాళ్లకల్‌లో గాడితప్పిన కాంగ్రెస్



- ఇరువురు నాయకుల పుట్టిన రోజు వేడుకలు పోటాపోటీ
- అదుపుతప్పడంతో భారీగా మోహరించిన పోలీసు బలగాలు

**మనోహరాబాద్, జనవరి 1. సిరి న్యూస్) :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గాడి తప్పింది. గురువారం గ్రామంలోని ఉన్నత పాఠశాల చౌరస్తా వద్ద ఓ పక్క మాజీ ఎమ్మెల్యే తుమ్ముకుంట నర్సారెడ్డి, మరోపక్క మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వర్గానికి చెందిన కాళ్లకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరుకల నరసింహ పుట్టినరోజు వేడుకలను నిర్వహించడానికి ఎదురెదురుగా స్టేజీలను ఏర్పాటు చేసుకొని డీజేలతో భారీ ఎత్తున సన్నాహాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. విషయం తెలుసుకున్న తూప్రాన్ పోలీస్ డివిజన్ పరిధిలోని తూప్రాన్, రామయంపేట, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, భారీ ఎత్తున పోలీసు బలగాలు గ్రామానికి చేరుకున్నాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పురం రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించడానికి స్టేజి ఏర్పాటు చేసుకున్నారు. ఇదిలా ఉండగా కాళ్లకల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎరుకుల నరసింహ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడానికి మైనంపల్లి హనుమంతరావు వర్గానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ నవ్య నాగరాజు గోడ్ ల ఆధ్వర్యంలో ఎదురుగానే స్టేజి ఏర్పాటు చేసుకున్నారు. దీంతో యువర్గాల నాయకులకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇరు వర్గాల వారు డిజె సౌండ్ ను ఏర్పాటు చేసి ఒకరు కంటే ఒకరు నినాదాలు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసు బలగాలు భారీగా ఇక్కడికి చేరుకున్నారు. నర్సారెడ్డి జిందాబాద్ అంటూ అక్కడి వర్గం వారు నినాదాలు చేయగా ఇక్కడి వర్గం వారు సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తుండగా ఘర్షణ వాతావరణ ఏర్పడింది. దీంతో తూప్రాన్ సీఐ రంగాకృష్ణ మైనంపల్లి వర్గం నాయకులతో మాట్లాడి తొందరగా పుట్టిన రోజు వేడుకలను జరుపుకొని వెళ్లిపోవాలని, అనంతరం నర్సారెడ్డి వచ్చి జన్మదిన వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. శాంతియుత వాతావరణం లో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఇలా ప్రజలను ఇబ్బందుల గురిచేయొద్దని వివరించారు. పోలీసుల విన్నపం మేరకు సీనియర్ నాయకుడు ఎరుక నరసింహ పుట్టినరోజు వేడుకలు జరుపుకొని కేక్ కట్ చేసుకొని ర్యాలీగా అక్కడినుండి తరలి వెళ్ళిపోయారు. అనంతరం గంట తర్వాత తూముకుంట నర్సారెడ్డి గ్రామానికి చేరుకొని జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి వెళ్లిపోయారు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



# తూప్రాన్ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసిన కమిషనర్ గణేష్ రెడ్డి



**తూప్రాన్ జనవరి 1 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం మున్సిపల్ ముసాయిదా ఓటర్ జాబితాను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో పబ్లికేషన్ చేశారు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉదయం 10:30 గంటలకు ముసాయిదా ఓటరు జాబితాలను పబ్లికేషన్ చేశారు మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డులు ఉండగా 20,427 మంది ఓటర్లు ఓటర్లు ఉన్నారు. మహిళలు 10,100, పురుషులు 10,327 మంది ఓటర్లు ఉన్నారు ప్రాజ ప్రతినిధులు ఏమైనా మార్పులు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేయాలని కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు మొదటి వార్డులో అత్యధికంగా ఓట్లు ఉండగా రెండవ వార్డులో అతి తక్కువ ఓట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నూతన సంవత్సరంలో ఆనందంగా ఉండాలి

- మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



**వెల్దుర్తి, జనవరి 01, (సిరి న్యూస్) :**వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు హనుమన్న గారి స్వరూప నరేందర్ రెడ్డి మండల ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు అలాగే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో మండలాన్ని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, సహకారంతో అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సరం లో వెల్దుర్తి మండల ప్రజలందరు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవితాలలో అభివృద్ధి కలగాలని ప్రతి కుటుంబంలో ఆనందంగా ఉండాలని అయన ఆకాంక్షించారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా విద్యుత్ ఉప కేంద్రం



**నర్సాపూర్ జనవరి 1 (సిరి న్యూస్) :** మండలం మూసాపేట్ గ్రామంలోని 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని గత సంవత్సరం కాలంగా కొందరు నాయకులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుస్తున్నారని గ్రామ యువకులు ఆరోపిస్తున్నారు. మూసాపేట్ గ్రామ యువకులు పలుమార్లు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ 31 బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో, సబ్ స్టేషన్ లో ఒక పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ భర్త , విద్యుత్ ఆపరేటర్ సత్యనారాయణ తో పాటు మరికొంత మంది మద్యం సేవిస్తూ గ్రామస్తులకు కనిపించారు ఈ ఘటనను సెల్ ఫోన్‌లో చిత్రీకరిస్తున్న హరీష్ వర్ధన్, నర్సింహా గౌడ్ పై దాడి చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే సబ్ స్టేషన్ లోపలికి వెళ్లి వస్తున్న సమయంలో మల్లికార్జున్, మోహన్ పై రాళ్లతో దాడికి కూడా ప్రయత్నించారని స్థానికులు తెలిపారు.ఈ ఘటన అనంతరం బాధితులు పోలీసులకు, విద్యుత్ శాఖ A.D (అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్)కు ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. గ్రామంలో కీలకమైన విద్యుత్ ఉపకేంద్రాన్ని ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు వినియోగించడం ద్వారా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.విద్యుత్ ఉప కేంద్రామా లేదా పార్టీ కార్యాలయమ అని గ్రామస్థులు యువకులు వాపోయారు.



# ఘనంగా గజ్వేల్ మాజీ శాసనసభ్యులు నర్సారెడ్డి జన్మదిన వేడుకలు



**గజ్వేల్ జనవరి 01(సిరి న్యూస్)** కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంతం కరుణాకర్ ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు కలిసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నర్సారెడ్డి ని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య, గ్రామ ఉప సర్పంచ్ సత్తయ్య ఉమ్మడి కొండపాక మండల ఏఎంసి చైర్మన్ వీరుపాక శ్రీనివాసరెడ్డి మరియు డైరెక్టర్లు పొద్దుటూరు శ్రీనివాస్ రెడ్డమైన రవి శివలింగ సత్యం గౌడ్ మరియు గ్రామ వార్డు మెంబర్లు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.